

# ఆత్మవంచన

[నాటకము]

పాత్రలు:

పురుషులు:—

రాజశేఖరం—కలెక్టర్ గారింట్లో వుండి చదువుకుంటున్న "వారాలబ్బాయి"
గోపాలం—శాంతమ్మగారి మేనల్లుడు
సూర్యనారాయణ—'ఫామిలీ ఫ్రెండ్'
కరుణాకరం—వారాలబ్బాయ్ స్నేహితుడు
రెడ్డి-వారాలబ్బాయ్ అంతరంగిక స్నేహితుడు
చిట్టన్న—కలెక్టర్ గారింట్లో నౌకరు

స్త్రీలు:—

శాంతమ్మ—కలెక్టర్ గారిభార్య
కామునీరాణి—కలెక్టర్ గారి పెద్దకూతురు
వాణి— ,, రెండోకూతురు
వీరమ్మ—చిట్టన్న భార్య
పూర్ణిమ చంద్రికాబోస్—బెంగాలీకన్య

సమయం—౧౯౩౭, మే ౨౫ వ తేదీ.

స్థలం—పట్నంలో కలెక్టర్‌గారి బంగళా.

[తెర లేవగానే శాంతమ్మగారు బల్లమీద ఏదో తడుముతూ కనపడుతుంది. కొంచెం పాతకాలపు మనిషి—పెద్దపూలబార్డరుచీర, మధ్యపాపిడి, అక్కడక్కడ నెరిసిన జుట్టు, మెరిసే దుద్దులు—ఏదో జ్ఞాపకం తెచ్చుగుని కాలెండర్‌కాగితం చించుతుంది.

స్టేజ్ రెండుభాగాలయ్యేటట్టుగా మధ్యన వో స్క్రీన్. పెద్ద భాగం హాలు. అందులో వొక పెద్ద బల్ల, రెండు మామూలుకుర్చీలు, వో సోఫా వుంటాయి. రెండోది చిన్నగది—అందులో బల్ల, ఫ్లవర్‌వాజ్, ఫొటోస్టాండ్, కార్నర్ టేబిల్, పుస్తకాల 'రాక్'. మరో గుండ్రనిబల్లమీద 'హార్న్' వుండే పాతమోడల్ గ్రామఫోన్. వాణీ సోఫాలో కూర్చుని పుస్తకానికి అట్ట వేస్తూవుంటుంది. వాణివయస్సు పదిహేడు—సన్నగా, పొడుగ్గా వుంటుంది, బాగా ఎఱుపు. కొంచెం పొట్టిగా గుండ్రంగా కనబడే మెడ—కోలమొహం, వూడిపోతూ, వొదులుగా వుండే జడ, నవ్వుతున్నట్లుగా వుండే వెడల్పునోరు, కొంటెగా చూసే కళ్లు—మొత్తంమీద నిదానంగా చూస్తేనేగాని ఆకర్షణీయంగా కనబడదు.]

**శ్రీ శివరాజు వెంకటసుబ్బారావు**
**(బుచ్చిబాబు)**

శాంతమ్మ—రాణీ యేదే?

వాణి—శారదగారింటి కెళ్లింది—

శాం—నిన్ననేగా వూళ్ళన్నీ తిరిగొచ్చారు, అప్పుడేషికార్లా?

వాణి—షికార్లు కాదే—వాళ్ళ పరిక్షాఫలితాలు తెలుస్తాయిటివాళ. — అక్కయ్యా,

రాణి—అది కాదు కారణం; ఇంగ్లీషుమాట్లకి తెనుగు రాదు; తెనుగుమాట్లకి ఇంగ్లీషు రాదు—అని గోపూ అన్నా డనుకోండి.

శాం—బాబూ, యీ పరీక్షలగొడవ కాసేపు కట్టి పెడుదురూ - వినలేక తల బ్రద్దలవుతోంది.

గోపు—అత్తయ్యా - బ్రద్దలవుతున్నది - మనలో మనమాట-చెవులా. తలా ?

శాం—అన్నాలకి లేవండి.

రాణి—అప్పుడే అన్నాలకే—రాజశేఖరంరాలేదుగా.

వాణి—నా కడుపులో మాడుతోంది,—మాకు ముందు పెట్టు—తరవాత తింటాడులే—

రాణి—మనం ముందుతిన్నామంటే, —అందులో ఫేలైనవాళ్ళం,—యింకేమన్నా వుందీ!

వాణి—అత్తమానూ, ఫేలైనవాళ్ళల్లో నన్నుకూడా జతపర్చకండి—

శాం—ఏం చిత్రమే,—మరీను—లేవండి—

(రాజశేఖరం వస్తాడు)

గోపు—వెయ్యేళ్లాయిష్షు నీకు—మాకు అన్నదానం చేశావయ్యా రాజశేఖరపండితా!

శేఖ—గోపాలంగారా—ఎప్పు డొచ్చారు ?

గోపు—కంగ్రాట్యులేషన్స్—మళ్లా మర్చిపోతా లేకపోతే—ఫస్టుక్లాస్‌లో ప్యాసయ్యా వన్నమాటేగాని, అర్థం లేని ప్రశ్నలు అడగడం మానలేదేమయ్యా నువ్వు?—ఇప్పుడే వొచ్చాను.

శేఖ—ఇంటిదగ్గరంతా కులాసా ?

గోపు—మరో అర్థంలేని ప్రశ్న. ఆ, అందరూ కులాసాయే.

వాణి—లైసెన్స్ యిచ్చారా ?

శేఖ—ఇచ్చారండి.

గోపు—నే నీమధ్య డ్రైవింగ్ నేర్చుకున్నాను—హెచ్. జి. వెల్స్ అన్నట్లు.

రాణి—నిన్ను ఫేల్ చేసిన మేస్టర్ల నెక్కించుగుని డ్రైవింగుచేద్దువుగాని లే.

గోపు—ఎక్స్‌క్యూజ్ మి. మేడమ్ క్యూరీ అన్నట్లు. మేస్టర్లు గాదు, ప్రొఫెసర్లు. వళ్ళా పెట్రోల్ కర్చులేకుండా, నీ పేపర్లుదిద్దిన మేస్టరమ్మల్నిగూడా యీ ట్రిప్పులోనే లాక్కుపోతాలే.

వాణి—బాబోయ్! నేనూ, శేఖరం ప్యాసైన వాళ్లం—ఫస్టుట్రిప్పు మాది. ఏం శేఖరం?

శేఖ—మీరందరూ వెడుదురుగాన్లెండి - నేనెందుకు?

శాం—అదేమిటోయ్—నువ్వూ వెళ్లు. సాయంత్రం తీరుబడేగా—

శేఖ—చదువుకుంటా లెండి—

గోపు—ఏమిటయ్యా, మహా—ప్యాసయ్యావనా—అతి చదువు, చదువుకున్నవారు అసహాయశూరు లవుతా రన్నాడు లాంగ్‌ఫెలో. డ్రైవింగొచ్చా నీకు?

శేఖ—వొచ్చు—కానీ........

గోపు—దేట్ డ్రైవ్—జీవితంలో నెగ్గాలంటే డ్రైవ్ వుండా లన్నారు, అమెరికన్స్ మొత్తంగా.

వాణి—అక్కయ్య అడుగుతేగని, శేఖరం రా డను కుంటాను.

శేఖ—అబ్బే, అదేం లేదండి—కులాసాగా మీ రెళ్లి రండి—

రాణి—పోనీ, నీకు డ్రైవింగ్ వాస్తే, నువ్వు డ్రైవ్ చేద్దువుగాని—

గోపు—అదేమిటి రాణీ - ఫస్టుక్లాస్‌లో ప్యాసైనవాణ్ణి కారు నడపమనడం భావ్యం కాదు—'దోస్ హు పాస్ ఆర్ బైపాస్‌డ్' అన్నాడు చర్చిల్.

శాం—షికారుమాట తరవాత ఆలోచిద్దాం,—ముందు భోజనాలకి లేవండర్రా.

గోపు—చాలా వుత్తమమైన ఆలోచన చేశావత్తయ్యా.

వాణి—వేమన్న అన్నట్లు—

(అందరూ వెడుతుండగా తెరపడుతుంది)

## రెండో రంగం

(ఆ సాయంత్రం)

[అందరూ ముస్తాబై బయటి కెళ్లడానికి సిద్ధంగా వున్నారు.]

రాణీ—నీతో వాణీ చెప్పింటగా ?

రాజ—అవునవును. ఆమధ్య అన్నట్లుంది.

రాణీ—అంత మందమనుషా—దాని బర్తుడేజ్ఞాపకం వుంచుకున్నావాడవ్.

రాజ—క్షమించాలి.

రాణీ—వాణితో దాని పెళ్లివిషయం ముచ్చటించే అవసరం యేమొచ్చింది ?

రాజ—నేను ముచ్చటించలేదు.

రాణీ—అవును, ఘాగొడవలు నీకెందుకు ? నువ్వు స్వతంత్రుడవు.

రాజ—నేను ఆఫీసుకెళ్లాలి. సాయంత్రం మాట్లాడు కుందాం, రాణీ—(తెర)

## ఐదో అంకం - మొదటిరంగం

రాణి గదిలో.

వాణి—ఎక్కడికే అక్కయ్యా ప్రయాణం?

రాణీ—నిన్నసాయంతం అమ్మని చూడ్డానికి శేఖరం వొస్తానన్నాడు. రాలేదు, ఎందుకో కనుక్కొద్దామనీ.

వాణి—అతని కేంపను లున్నాయో, పెద్దవుద్యోగి.. నీ కెందుకు అతని జోలి ?

రాణీ—నాజోలి నీకెందుకూ? నువ్వతనితో పెళ్లి ముచ్చట్లాడుకున్నావట.

వాణి—ఆడితే ఏం తప్పా ?—నాపెండ్లికి ఇన్వైట్ చేశాను. నువ్వాడే ముచ్చట్లే నేనూను.

రాణీ—వాళ్ల దగ్గరపెట్టకు మాట్లాడు వాణీ. ఆ అడుక్కుతినేవాడితో నాకు ముచ్చట్లేమిటి ?

వాణి—అంత అవసరం లేదానవు ఎందు కెడు తున్నావు? నీకు పెండ్లయింది—నువ్వే వాళ్ల దగ్గర బెట్టుకో.

రాణీ—నోర్ ముయ్ ! నీకేకదా పెండ్లి కాబోతోందని మహ ఆడిపోతున్నావ్!

వాణి—పెడ్డెందికదా అని నువ్వే ఆడిపో తున్నప్పుడు, కానిదాన్ని నే నాడితే తప్పా ?

రాణీ—ఛప్ ! (సాసర్ విసిరికొడుతుంది)

వాణి—సాసర్లు బద్దంకొడితే ఏం ప్రయోజనం ?

రాణీ—(ఏడుస్తుంది)

శాంతమ్మగారు—(లోపల్నుంచి) అయ్యో.... మందు తెచ్చారా—అల్లుడింకా ఆఫీస్‌నుంచి రాలేదూ—మీరు కీచులాడుకుంటున్నారా?

వాణి—వూరుకో అక్కయ్యా—ఇంకెప్పుడూ అనను నేను. మన కెందుకు అతని జోలి అన్నాను. స్వతంత్రు డైతర్వాత, మంచ్లో బ్రతుకుగా వుంటాడా అతను—నీ వెర్రికాని.

రాణీ—పో, పో —నాతో మాట్లాడకు. నారాయణ, కరుణాకరం, రెడ్డి వాళ్లదరికంటే అతను యెక్కువా !! వాళ్ల నే యెల్లా చెబితే అల్లా వింటారే—వారాలు చేసుకుని బ్రతికిన యీ ఫూల్ నన్ను—నన్ను ...(ఏడుస్తూ) తృణీ కరిస్తాడా?

వాణి—అక్కయ్యా, ఎక్కడికి, ఎక్కడికి—

శాం—ఏమిటర్రా అది . . .

(రాణి హాండ్‌బాగ్ తీసుకుని, తొందరగా వెడుతుంది. వాణి వారిస్తూ వెళ్లి, ఆయాసంతో సోఫాలో కూలిపోతుంది.)

## —రెండోరంగం

[రాజశేఖరం బంగళా—మధ్యాహ్నం మూడుగంట లవుతుంది. శేఖరం వొదులు పైజామా, పొడుగు చేతుల లాల్చీ వేసుగుని ఈజీఛెర్‌లో వుంటాడు. రుమాలు ఉడి కొలొన్‌లో ముంచి నుదుటిమీద వేసుకొని, వొక్కొక్క చుక్కే పోసుగుంటాడు. రెండు మూడు కుర్చీలు, సోఫా, ఆఫీసుబల్ల, దానిమీద పూర్ణిమఫొటోస్టాండ్, మూల టేబిల్ మీద రేడియో పెట్టువుంటాయి. తెర లేవగానే, మెల్లిగా రేడియో మోగుతుంటుంది. వెనక నుంచి గ్రామఫోన్ పెట్టొచ్చు—లేకపోతే, వాద్యసంగీతం వినిపించొచ్చు.]

(రెడ్డి ప్రవేశిస్తాడు)

రాజ—కమిన్ రెడ్డీ, కూర్చో.

రెడ్డి—ఇవాళ ఆఫీసుకి రాలేదట-ఒంట్లో బాగా లేదా?

రాజ—మరేం లేదు, కొంచెం బద్ధకంగా వుంది. మీ సామాన్లు జాగ్రత్తగా చేరినట్లు తెలిసిందా ?

రెడ్డి—నిన్ననే ఉత్తరం వొచ్చింది. థాంక్స్ చెపుదామ నొచ్చాను.

రాజ—రెడ్డీ. నీతో వోవిషయం చెప్పాలి. ఎన్నడూ చెయ్యంది, నీవిషయంలో అసవ్యంగా చేస్తేగాని పని జరి గిందికాదు—నామనస్సు పీకుతోంది.

రెడ్డి—నువ్వల్లా అనుకోగూడదు. అట్లాగైతేకాని పన్లు జరగవు—ఈవుద్యోగస్థులందరూ, పీలా ముక్కుకి సూటిగా వెడతారనకోగూడదు.

రాజ—నారాయణగార్ని కూడా తీసుకురా లేక పోయావా? ఉండు. టిక్కెట్స్ తీసుకొస్తాను. ఇవాళ మా బోయ్ లేడు. సినిమాకి పొమ్మన్నాను.

రాణి—నే యిప్పు డొస్తానని తెలుసా?

రాజ—ఎప్పు డొస్తావో తెలీదుగాని. ఎక్కడ్నించి వొచ్చావో తెలుసు!

రాణి—ఇంటిదగ్గరనుంచే.

(హాండ్ బాగ్ సర్దుతుంటే ఏదో కాగితం కింద పడుతుంది)

రాజ—మందులషాపునుంచి వొచ్చావు.

రాణి—నీ కెలా తెలుసు?

రాజ—అదుగో, బిల్లుచీటీ కింద పడింది.

రాణి—ఇవా—మాఅమ్మకి మందు కొన్నాను.

రాజ—ఎల్లా వుంది వారికి—?

రాణి—రాత్రి చూడ్డానికి వొస్తానని రాలే దేం?

రాజ—తీరలేదు. కాగితాలూ అవీ చూసేటప్పటికి పదైంది—రేడియో అల్లా వింటూ నిద్రపొయ్యాను. ఫ్యాన్ చెయ్యనా? వారు లేచి తిరుగుతున్నారా?

రాణి—అల్లాగే వుంది. ఎల్లా వుండేదీ నీకు నిజంగా కావాలా?

(వెనకాల రేడియో పాట వినబడుతూ వుంటుంది)

రాజ—నే నేది చెప్పినా నువ్వు నమ్మలేవు. రాణీ—చిన్నప్పటినుంచీ మీయింటో వున్నాను. నా కామాత్రం కృతజ్ఞత వుండటం అసహజమా?

రాణి—ఉన్నట్లు ఋజువుదొరకలేదులే.

రాజ—రాణీ, ఈనాటితో నే నో గొప్ప జీవిత రహస్యం తెలుసుకున్నాను, అది నీకు కావాలంటే చెప్పి వేస్తాను.

రాణి—ఈపూట చిత్రంగా మాట్లాడుతున్నావే! ఏమిటా రహస్యం?

రాజ—మనుషులు ఎందుకు ద్వేషిస్తారో?

రాణి—ఆ ప్రశంస దేనికిప్పుడు?

రాజ—మనుషుల హృదయంలో ఎందుకు ప్రేమ వుండదో తెలుసుకున్నాను.

రాణి—ఎందుకో!

రాజ—వారి కేం కావాలో తెలీక.—తెలిస్తే దాన్ని సాధించడానికి యత్నిస్తారు. తెలీకపోవడంవల్లే యీ ఆవేదన. నీ కేం కావాలో చెప్పు. యివ్వగలిగిందైతే యిస్తాను.

రాణి—ఇవ్వకూడనివికూడా వుంటాయా?

రాజ—అది నీకు తెలియాలి.

రాణి—నువ్వు నా కిచ్చే దేమిటి? మేమే యిన్నేళ్లూ నీ కిచ్చాం.

రాజ—దానికి నీకోరికప్రకారం బదులుయివ్వలేకపోయాను. అంతేనా? రాణీ, నిన్ను చూస్తే జాలేస్తోంది. నువ్వు పుచ్చుగునే స్థితిలో లేవు. నాజీవిత ట్రాజెడీ అయింది. కాని, అందమైన, వుదాత్తమైన ట్రాజెడీని యిప్పుడు హాస్యాంతం చెయ్యకు.

రాణి—నే నేం చేశా నిప్పుడు—?

(బాగ్ మళ్లా తడుముతుంటే ఏదో పొట్లం పడుతుంది)

రాజ—అదేవిటో పొట్లం పడిపోయినట్లుంది—అమ్మగారికి మందుపొట్లం కాబోలు.

రాణి—అవును. యిల్లా తే. (లాక్కుంటుంది)

రాజ—తీసుకో—వెళ్లి పాపం ఆవిడకి యిచ్చిరా. పోనీ, మనం వెళ్లి యిచ్చివొద్దామా?

రాణి—యీపూటకి మందుంది. నన్ను చూసి జాలి పడనక్కరలేదులే.

రాజ—రాణీ, నిజంగా జాలేస్తోంది. నిష్కారణంగా వొక అమాయకురాలి మృత్యువుకు కారణం అయ్యావు. నేను నీకోసం షిల్లాంగ్ నుంచి యిక్కడికి ట్రాన్స్ఫర్ చేయించుకున్నా ననుకుంది పూర్ణిమ.

రాణి—అది అబద్ధమని నాతో చెప్పక్కర్లేదు. నీమాటలు నాకు అర్థంకావడంలా.

రాజ—నీక్కావాల్సింది పొందలేకపోయ్యావు. నేను నీ కేమీ యివ్వలేని స్థితిలో పెట్టావు నన్ను.

రాణి—నాడబ్బు నామొహాన పారేశావుగా!

రాజ—డబ్బా? అదొక్కటే నీ కక్కరలేంది. పొగడ్త, స్నేహం, ఆప్యాయం, అంతరంగికం—అవి కావాలి—వాటిని నేను యివ్వలేను. నా బీదరికం మనిద్దరి మధ్యా గోడలా వుంది: అది నువ్వు దూకలేవు: నేను పడగొట్టలేను. ట్రాజెడీ కాదూ? కాఫీ కలిపి తీసుకొస్తా—

(లోపలి కెళ్లి, రెండు కప్పులతో కాఫీ తీసుకొస్తాడు)

రాజ—డిలే చేశాను. క్షమించు—అదేమిటీ, ఫ్యాన్ పెట్టగున్నా చెమట్లు పోసేస్తున్నాయి?—ఏం? రాణీ, వొంట్లో బాగా లేదా?

రాణి—అబ్బే, ఏంలేదు. బాగానే వున్నాను. నీ చమత్కారం మాటలకి అర్థం తెలుసుకుంటున్నాను.

